

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

15 మార్చి ,2025 శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసనల వెల్లువ

- పలుచోట్ల రాస్తారోకోలు
- ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనాలు
- కుట్రపూరితంగా సస్పెన్షన్ వేటు : బీఆర్ఎస్ నేతలు
- దళితుల పక్షపాతి జగదీశ్‌రెడ్డి : దళిత నేతలు

**నల్లగొండ-నవభూమిబ్యూరో:** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం పట్ల ఉమ్మడి జిల్లాలో వరుసగా రెండో రోజు నిరసనలు వెల్లువెత్తాయి. గురువారం సభలో సస్పెన్షన్ ప్రకటన వెలువడగానే తక్షణమే చాలా ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కుట్రలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలు, దిష్టిబొమ్మల దహనాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన చేపట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల పార్టీ నేతలు ఆందోళనలకు దిగారు. ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ మిర్యాలగూడలో పార్టీ శ్రేణులు రోడ్లపైకి వచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వం తక్షణమే జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. బస్టాండ్ ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం అక్కడే ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడులో అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే జగదీశ్‌రెడ్డిపై పెట్టిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని, ప్రభుత్వ కుట్రపూరిత చర్యలు మానుకోవాలని నినాదాలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దమనం చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తూ కోదాడ-మిర్యాలగూడ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలు మానుకోవాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. మఠంపల్లిలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. నిరసన ప్రదర్శనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. గరిడేపల్లిలోనూ పార్టీ నేతలు, కార్యకర్తలు స్పందించి నిరసన చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను తగులబెట్టారు. నేరడుచర్లలోనూ పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలంటూ ఆందోళన చేపట్టారు. పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పాలకవీడు మండల కేంద్రంలో పార్టీ నేతలు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇక సూర్యాపేట బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీకి చెందిన దళిత నేతలు నెమ్మాది భిక్షం, జీడి భిక్షం తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు. దళితుల పట్ల జగదీశ్‌రెడ్డికి అపారమైన ప్రేమ ఉంటుందని, ఆయన దళిత పక్షపాతి అని స్పష్టం చేశారు. దళిత స్పీకర్‌ను అడ్డుపెట్టుకుని జగదీశ్‌రెడ్డిపై నీచ రాజకీయాలకు తెర లేపడం తగదన్నారు. తక్షణమే జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



# గ్రూప్స్‌లో సత్తా చాటిన యువకులు

- సిరిపురం యువకుడికి గ్రూప్-3లో 9వ ర్యాంక్.. గ్రూప్-2లో 20వ ర్యాంక్
- గతంలో గ్రూప్-4 సాధించి జూనియర్ అసిస్టెంట్‌గా విధులు





**రామన్నపేట-నవభూమి:** గ్రూప్- 3 పరీక్ష ఫలితాల్లో మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సిల్వేరు సురేశ్ రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంక్ సాధించాడు. 450 మార్కులకు గానూ 323.184 మార్కులు పొందాడు. ఇతను గ్రూప్‌లో -2లో కూడా రాష్ట్ర స్థాయిలో 20వ ర్యాంక్ సాధించాడు. సిల్వేరు సత్తయ్య, మంగమ్మల చిన్నకుమారుడైన సురేశ్ గ్రామంలోని నేతాజీ హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివాడు. పాలిటెక్నిక్ డిప్లొమా అనంతరం బీటెక్ పూర్తి చేశాడు. గతంలో గ్రూప్- 4లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి ప్రస్తుతం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. గ్రూప్స్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## గ్రూప్-3 లో మోత్కూరు వాసికి 29వ ర్యాంక్

**మోత్కూరు-నవభూమి:** గ్రూప్-3 ఫలితాల్లో మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన గుర్రం సాయికృష్ణారెడ్డి రాష్ట్ర స్థాయిలో 29వ ర్యాంకు సాధించాడు. ఆయన ఇప్పటికే గ్రూప్-2, గ్రూప్-4 పరీక్ష ఫలితాల్లో ప్రతిభను చాటాడు. గ్రూప్-1లోనూ 900 మార్కులగాను 446 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆయన ప్రస్తుతం యాదాద్రి కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు.

# ఒకే వ్యక్తికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

**ఆత్మకూర్ ఎస్-నవభూమి :** ఆ కుటుంబంలో ప్రాథమిక విద్యను కూడా ఎవరూ పూర్తి చేయలేదు. చదువుకునే వారికి సరైన చేయూతనిచ్చే వారు లేరు. అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా శ్రమించి ఒకటి కాదు, రెండు కాదు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు ఆ యువకుడు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం గట్టిగల్లు గ్రామానికి చెందిన రోజువారి కూలీలు కోన లింగయ్య-పద్మ దంపతుల ప్రథమ పుత్రుడు సతీశ్. టీఎస్‌పీఎస్సీ శుక్రవారం విడుదల చేసిన గ్రూప్ -3 ఫలితాల్లో స్టేట్ 211 ర్యాంక్ సాధించాడు. సతీశ్ గత 8 ఏళ్లుగా పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో ఒకవైపు ఉద్యోగం చేస్తూనే మరోవైపు ప్రిపరేషన్‌ను కొనసాగించాడు. దీంతో గత సెప్టెంబర్ లో విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో సెలక్ట్ అయ్యాడు. తాజాగా గ్రూప్ 3లో ర్యాంక్ సాధించాడు. సతీశ్‌కు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఒకవైపు కుటుంభ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపై అందరూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## పోచంపల్లిలో ఘనంగా హెూలీ సంబరాలు

**హెూలీ సంబరాలలో పాల్గొన్న నేతాజీ యువజన సంఘ సభ్యులు**

**సంబరాలలో పాల్గొన్న యువత**







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 14-** భూధాన్ పోచంపల్లి మండల, పట్టణవ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పురపాలక కేంద్రంలో ఉదయం నుండి హెూలీ సంబరాలు మొదలయ్యాయి. కాగా స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు జల్లుకుంటూ ర్యాలీ నిర్వహించి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి వీధి వాడవాడ చిన్న పెద్దలంతా రంగులు పూసుకుని తమ హెూలీ పండుగను సంబరాలతో నిర్వహించుకున్నారు

## స్వామి వారి బ్రహ్మెూత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు



**కోదాడ మార్చి 14(నవభూమి ప్రతినిధి)-** మండలం తొగర్రాయి గ్రామం లో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి కళ్యాణ బ్రహ్మెూత్సవాల సందర్భంగా దేవాలయ కమిటీ,వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ అమరనాయిని సంధ్య, ముడుంబా నాగవైష్ణవి లు పరిశీలకులుగా వ్యవహరించి విజేతలను ఎన్నిక చేశారు. మొదటి బహుమతి పల్లె శిల్ప, రెండవ బహుమతి అంబడిపూడి మౌనిక, మూడవ బహుమతి యలమర్తి శైలజ, నాల్గవ బహుమతి కొండ శాంతి సాయికృష్ణ తదితరులు బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, యాదా రమేష్, శ్రీనివాసరావు, అచ్యుతారాం, దేవరశెట్టి నారాయణరావు, దేవాలయ కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు,దొంగల అనిత, నాగమణి, లింగేశ్వరి, లక్ష్మి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కేఎల్ఐ కింద కొత్త ఆయకట్టుకలేనా ?

**నాగర్‌కర్నూల్, నవభూమి ప్రతినిధి మార్చి 14-** అనేక అభ్యంతరాలు, అడుగడుగునా అవాంతరాలు, నిధుల లేమి మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని (ఎంజీకేఎల్ఐ) నిర్వీర్యం చేస్తోంది. నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు వద్ద పథకం ప్రారంభమై దాదాపు 13 ఏళ్లు కావస్తున్నా చివరి ఆయ కట్టు వరకు సాగునీరందకపోగా కొత్త ఆయకట్టు స్థిరీకరణ జరగకపోవడం మెట్ట రైతులను నిరాశకు గురి చేస్తోంది. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో పథకానికి అంకురార్పణ జరిగింది. పరిమితమైన బడ్జెట్‌తో పనులు ప్రారంభమైనా ఆ తర్వాత ఊపందుకున్నాయి. రెండు లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరందించాలనే సంకల్పంతో చేపట్టా రు. నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, జడ్చర్ల, అచ్చంపేట ప్రాంతాలకు సాగునీరు అందించాలని డిమాండ్ రావడంతో క్రమంగా ప్రాజెక్టు ప్రాధాన్యతలు మారుతూ వచ్చాయి. ఈ క్రమంలో 4.51 లక్షల ఎకరాలకు సాగునీరందించాలని లక్ష్యాన్ని నిర్దేశించగా ఆచరణలో మాత్రం అమలు కావడంలేదు.

కొత్త ఆయకట్టు స్థిరీకరణ కలేనా ?

కేఎల్ఐ కింద కొత్త ఆయకట్టును స్థిరీకరించి మెట్ట ప్రాంతాలకు సాగునీరందే అంశం ఈ ప్రాంత రైతుల కు కలగానే మిగిలిపోతుందా అనే సంశయం మొదలైంది. కల్వకుర్తి, అచ్చంపేట బ్రాంచ్ కెనాళ్ల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరందకపోగా కేవలం 540 చెరువులు, కుంటలను నింపి వాటి ద్వారానే ఆయకట్టుకు నీరందిస్తున్నారు.

45 రిజర్వాయర్ల సంగతేంటి ?



4లక్షల 51 వేల ఎకరాలకు సాగునీరందించాలని రూపొందించిన ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టుకు కనీసం 45 టీఎంసీల నీరు అవసరమవుతుంది. కేవలం కృష్ణానది వరద జలాలపై ఆధారపడిన ఈ ప్రాజెక్టుకు నీటిని తోడుకునే సమయంలో నిల్వ చేసుకునే రిజర్వాయర్ల సామర్థ్యం లేదు. నార్లాపూర్, సింగవట్నం, జొన్నల బొగుడ, గుడిపల్లి గట్టు రిజర్వాయర్లలో 3 టీఎంసీల లోపు నీటిని మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో కేఎల్ఐకి 17 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే విధంగా ప్యాకేజీ నెంబరు 28లో మూడు, 29లో 28, 30లో 14 రిజర్వాయర్లు నిర్మించాల ని వ్యాప్‌కో సంస్థ పదేండ్ల క్రితం చేసిన సర్వే కార్య రూపం దాల్చలేదు. ఇందుకు సంబంధించిన భూసేకర ణ అంశం కూడా కొలిక్కి రాకపోవడంతో మిగతా రైతుల్లో ఆందోళన నెలకొన్నది.

# వైభవంగా రంగనాయకుడి రథోత్సవం

**పెబ్బేరు నవభూమి ప్రతినిధి మార్చి 14-** వనప ర్తి జిల్లా శ్రీరంగాపురంలోని రంగనాయకుడి రథోత్సవం గురువారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆలయ ధర్మకర్త కృష్ణదేవ రావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యతిథులుగా హాజరై ప్రధాన ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రంగనాయకస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి పల్లకీలో తీసుకువచ్చి రథంపై ఉం చారు. అనంతరం రథాన్ని ఆలయ ధర్మకర్త కృష్ణదేవ రావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి ముందుకు కదిలించారు. భక్తులు రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. గోవిందనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగా యి. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ జిల్లాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చారు. రథాన్నిలాగే సమయంలో ఒకవైపు గొలుసు తెగిపోవడంతో అదుపు తప్పింది. విద్యుత్ సరఫరాను నిలిపివేసి ట్రాక్టర్ సహాయంతో దారిలోకి తీసుకువచ్చారు. సీఐ రాంబాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ జాతర 15 రోజులుగా కొనసాగుతోందని ఆలయ కమిటీ సభ్యు లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు నిర్వాహకు లు, గ్రామస్థులు



అన్నదానం, తాగునీరు, వైద్య సదుపా యం కల్పించారు. జాతరలో నిర్వహించిన సాంస్కృతి క కార్యక్రమాలు భక్తులను అలరించాయి. మాజీ సర్పంచ్ వాణి, మార్కెట్‌కమిటీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, శ్రీలతారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీహరిరాజు ఉన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపడుకుంటా

- **స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి**
- **మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



**అశ్వారావుపేట రూరల్ మార్చి 14 నవభూమి:** అశ్వారావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈరోజు అశ్వారావుపేట మండలం, మామిళ్ళవారిగూడెం గ్రామం లో కనకం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి మోహన్ రావు నివాసంలో స్థానిక ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని.అధికారంలోకి రావాలనే ఆశతో అడ్డగోలుగా హామీలిచ్చి ఈరోజు అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేసి



కాలక్షేపం చేస్తున్నారని.ఏ క్షణం ఎవరి సీటు పోతుందో అనే భయంతో ప్రజలను,పరిపాలనను గాలికి వదిలేసి ప్రతి ఒకరు దోచుకునే,దాచుకునే పనిలో ఉన్నారని.ప్రజల్లో వ్యతిరేకత ఉనందున స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి సైతం వెనకడుగు వేస్తున్నారని..రాబోయే రోజుల్లో ఏ నిమిషమైన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక తప్పదని...ఆ సమయంలో నాయకులు,కార్యకర్తలు అందరు సమన్వయంతో పని చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించాలని.నేడు కష్టంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో అదే స్థాయిల గౌరవం దక్కే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి,మండల బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జుజ్జూరి వెంకన్న బాబు,మోహన్ రెడ్డి,చిన్న సత్యనారాయణ,తాండ్ర యుగంధర్,కూరపాటి నరేష్,మిండ శ్రీనివాస్ రావు,కొర్సా ప్రతాప్,పొట్టా రాము,వనం బాబురావు, యాసం శ్రీను, తాటి వెంకప్ప, సింగిరాల నాగేంద్ర, రత్నకర్, కొనకళ్ళ శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు